J.V.R GOVERNMENT COLLEGE. SATHUPALLY, KHAMMAM Dist. TS.
(Affiliated to Kakatiya University,Warangal)
Contact No: 08761 295098. 9154806772 e-mail: sathupallyjkc@gmail.com
Website: https://gdcts.cgg.gov.in/sathupally.edu

## DEPARTMENT OF BOTANY

## DETAILS OF FIELD WORK 2021-22

| Academic Year | No. of Field trips conducted | Field visit to | No. of Students Participated | Date | Purpose |
|---|---|---|---|---|---|
| 2021-22 | 03 | Field visit to Coconut Seed Centre, Achyuthapuram | 37 | 02-05-2022 | To study the Coconut varieties and seed production methods |
| | | Field visit to Forest Research Centre Achyuthapuram Aswaraopet | 37 | 03-05-2022 | To study the various Forest trees, sylviculture practices |
| | | Field visit to Central Oil Palm Nursery Achyuthapuram Aswaraopet | 37 | 03-05-2022 | To Study factors in Oil palm Seed germination & Oil Palm Nursery Management |

### ఆయిల్‌ఫామ్, కొబ్బరి విత్తనోత్పత్తి కేంద్రాన్ని క్షేత్ర పర్యటన చేసిన జేవీఆర్ విద్యార్థులు

సత్తుపల్లి, మే 3, ప్రభాతవార్త:
స్థానిక జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు అశ్వాపురంలోని కేంద్రీయ ఆయిల్ పామ్ నర్సరీ, కొబ్బరి విత్తనోత్పత్తి కేంద్రాలను మంగళవారం క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ నర్సరీ ఇంచార్జి అశోక్ విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఇండోనేషియా, కొస్టారికా దేశాల నుంచి విత్తనాలను దిగుమతి చేసుకొని ఇక్కడ నర్సరీలను పెంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే నర్సరీకి ఉపయోగించే వర్మి కంపోస్ట్‌కు రక్షణగా బారియర్ ప్లాంట్స్, ఆయిల్ ఫామ్



నర్సరీ మేనేజ్‌మెంట్, వ్యాధుల సస్యరక్షణ చర్యలు, అంతర పంటలు ఆయిల్ ఫామ్ దిగుబడి, నాటే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక దిగుబడి ఇచ్చే రకాలను ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం అశ్వారావుపేటలోని కొబ్బరి విత్తనోత్పత్తి కేంద్రంలో కొబ్బరి రకాల గంగ బోండం, డ్వార్ఫ్ కేరల రకం, ఆరెంజ్, ఎలో డ్వార్ఫ్ రకాలను వివరించారు. కొబ్బరిలో ఎర్ర ముక్కు పురుగు నివారణ పద్దతులను అధ్యయనం చేశారు. అనంతరం జేవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు మాట్లాడుతూ ఇటువంటి క్షేత్ర పర్యటన వల్ల విద్యార్థులలో అచరణాత్మక జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఈ క్షేత్ర పర్యటనలో వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె. విజయ్ కుమార్, హెర్బేరియం కీపర్ బి. రఘురాం, డి. రవి, బిఎస్‌సి వృక్ష శాస్త్ర నాల్గవ, 6వ సిమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త Wed, 04 May 2022
https://epaper.vaartha.com/c/67820256






ఈనాడు
epaper.eenadu.net

## క్షేత్ర పర్యటనలతో ఆచరణాత్మక విజ్ఞానం

**అశ్వారావుపేట, న్యూస్‌టుడే:** విద్యార్థులు నిరంతరం చేసే క్షేత్ర పర్యటనలతో ఆచరణాత్మక విజ్ఞానం అలవడుతుందని సత్తుపల్లి ప్రభుత్వ జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.రామచంద్రరావు అన్నారు. అశ్వారావుపేటలోని పామాయిల్ పరిశ్రమ, కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రం, అచ్యుతాపురం ఉద్యాన, ఆయిల్‌పాం ప్రదర్శనా క్షేత్రాలు, నారంవారిగూడెం కేంద్రీయ ఆయిల్‌పాం క్షేత్రాలను జేవీఆర్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం బీఎస్సీ 4, 6వ సెమిస్టర్ విద్యార్థులు మంగళవారం పరిశీలించారు. గ్రీన్‌హౌస్, పాలీహౌస్, షేడ్‌నెట్‌లలో ఆయిల్‌పాం గింజలు నాటడం, మొక్కల పెరుగుదల, రైతులకు దశలో ఇస్తారో టీఎస్ ఆయిల్‌ఫెడ్ డీఓ వలపర్ల ఉదయ్‌కుమార్ వివరించారు. పామాయిల్ పరిశ్రమ మేనేజర్ బాలకృష్ణ విద్యార్థులకు సంస్థ వివరాలు తెలిపారు. కొబ్బరి రకాలు తదితర అంశాలను ఉద్యాన అధికారి కిషోర్ తెలిపారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.విజయకుమార్, హెర్బేరియం కీపర్ బి.రఘురాం, డి.రవి పాల్గొన్నారు.

కొబ్బరి నారు కోసం విత్తనాలు పెట్టే విధానాన్ని తెలుసుకుంటున్న విద్యార్థులు

Date : 04/05/2022 EditionName : TELANGANA ( KHAMMAM ) PageNo :



**Coconut Seed Production Centre-Achyuthapuram**

Forest Research centre & Oil Palm Nursery






